REGD. No. H 18

విడిప్రతి 0-25 పై.

15-12-67 శుక్రవారం

నెల్లూరు శ్రీ లీలామహలులో
17-12-67 ఆదివారం
Press for Time
కలర్ పిక్చర్
నార్మన్ విస్‌డం
నటించిన హాస్య చిత్రం

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 49

నెల్లూరు శ్రీ వెంకటేశ్వరలో
15-12-67 నుండి
హ్యాట్నీతో ప్రారంభం
రోజూ 3 ఆటలు : ఆదివారం 4 ఆటలు
పచ్చి సమర్పించు
'ఎరౌండ్ ది వరల్డ్'
రాజ్‌కపూర్-రాజశ్రీ-మొహమూద్
సంగీతం : శంకర్-జైకిషన్



## స్వర్గీయ దొడ్ల సుబ్బారెడ్డి

## సంస్మృతి

❖

నెరదాత, నెల్లూరు మండల భూరి విద్యా వైద్య సంస్థల ప్రదాత శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారు అస్తమించి సంవత్సరం అవుతున్నది.

వారి ప్రథమ వర్ధంతి

సందర్భంగా, 18-12-67 తేది సోమవారం మహమ్మదాపురంలో వారి సంస్మృతిగా అన్నదానం జరుగును.

ఆ నాటి సాయంకాలం 5-30 గంటలకు

పండిత సన్మానము జరుగును.

బ్రహ్మశ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు శ్రీ దొడ్ల రామిరెడ్డి జి. ప. హైస్కూలు భవనంలో సన్మానింపబడుదురు.

# ధాన్యంధరలు - సేకరణ

## దిక్కు దివాణం లేనివారికోసమే లేవనింగు-

## ఫ్రీ మార్కెట్టే అందరికీ శ్రేయస్కరం!

కొత్తపంటరాగానే ఆహారపదార్థాల ధరలు తగ్గి, సమృద్ధిగా లభ్యమవుతాయని, ఇప్పటిదాకా ఓర్పు వహించమని ప్రభుత్వం ప్రజలను కోరింది. ప్రజలుకూడా అలాగే వూహించారు. కాని వాస్తవ పరిస్థితి మరో విధంగా వుంది.

శ్రీకాకుళం, నల్లగొండ, నెల్లూరు, గుంటూరు, చిత్తూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మెట్టపంటలు అనావృష్టి కారణంగా బాగా దెబ్బతిన్నాయి. కొత్తధాన్యం వచ్చినప్పటికీ బియ్యంధరలు విషయంలో రాష్ట్రప్రభుత్వం అవలంబించిన విధానం మూలంగా, ధరలు తగ్గకపోగా పూర్వం కన్న హెచ్చిపోతున్నాయి. ధరలు హెచ్చు స్థాయిలో వున్నందున, తరుగు ప్రాంతం లోని ప్రజలు కొనలేక పోతున్నారు.

ధాన్యానికి, బియ్యానికి కనీసధరతప్ప అత్యధికధర పరిమితిలేదు కనుక మిల్లర్లు, పెద్ద భూస్వాములు, వ్యాపారస్తులు నిలవలు బాగాచేస్తూ ధరలు ఇంకా హెచ్చడానికి తోడ్పడుతున్నారు. రైతులవద్దకాని మిల్లర్లవద్దకాని వారి నిలవల్లో 40 శాతం కనీసధరకు ఖరీదుచేసుకునే హక్కు ఫుడ్ కార్పొరేషనుకువుంది. ఐతే, డబ్బు అత్యవసరంగావున్న చిన్నకారు రైతులవద్ద కొని కార్పొరేషనుకు అమ్మేస్తూ, తమ నిలవలను మాత్రం "ఓపెన్ మార్కెటు"లో అమ్ముకొనడానికి దాచుకుంటున్నారు. ఉదాహరణకు పశ్చిమగోదావరిలో ధాన్యం ప్రొక్యూర్‌మెంటు ధర క్వింటాల్ 1కి

మా హైదరాబాదు
విలేఖరి

రూ. 46. కాని బయట రూ. 53.50 కి అమ్ముతున్నది. ఈ రూ. 53.50 కి ధాన్యం కొని కార్పొరేషన్ నిర్ణయించిన ధరకు బియ్యం అమ్మినాకూడా మిల్లరుకు ఇప్రాకు మూడునాలుగు రూపాయలు గిట్టుతున్నాయి.

ఈసారి 8 లక్షల టన్నుల బియ్యం సేకరించి తీరుతామని రివెన్యూమంత్రి పి. వి. రాజుగారు ప్రకటించారు. సేకరణ చేయరేమోనన్న అపోహతో రైతులు మిల్లులకు ధాన్యం అమ్మడంలేదని తెలుస్తున్నది కనుక ఈ విషయం స్పష్టంచేయ దలచానని అయనంటున్నారు. నిజానికి ప్రభుత్వం సేకరణ చేయబోదనికాదు రైతులు మిల్లర్లకు అమ్మ నిరాకరిస్తున్నది; అసలు ఏ మాత్రం వసతి రైతుకున్నా, ఒక వాళ్లరు పెట్టుకుంటున్నారు. ఆదింపు కొని న్యాయంగా అమ్ముకుంటున్నారు. దొంగ సారాయిబట్టీల్లాగా ఈ అనుమతిలేని హల్లర్లు గ్రామగ్రామంలో వెలుస్తున్నాయి. దొంగ సారాయి చేసేవారు సునాయాసంగా వేలకువేలు గణిస్తున్నట్టుగా వీరూ గణిస్తున్నారు. వీరినుండి ఖరీదుచేసి కరువు ప్రాంతాలకు, పొరుగు రాష్ట్రాలకు దాటుగా రవాణాలుచేస్తూ బియ్యం వర్తకులు విపరీతమైన లాభార్జన చేస్తున్నారు. వీరంతా పలుకుబడి కలిగిన వ్యక్తులు కనుక ప్రభుత్వం చట్టంతయం వీరికేమాత్రంలేదు. ఈ పరిస్థితి మూలంగా కొద్ది పెట్టుబడితో అత్యధిక లాభార్జనావకాశంకల వ్యాపారం ఈనాడు బియ్యం వ్యాపారం.

ప్రభుత్వం, ఫుడ్‌కార్పొరేషన్‌ద్వారా ఎనిమిదినుండి పదిలక్షల టన్నులదాకా సేకరణ చేయనున్నది. ఇదికాక దొంగ రవాణాలు యధావిధిగా జరిగిపోతాయి.

—కొరవ 2 వ పేజీలో

క్రిస్మసు - నూతన సంవత్సరములకు మా శుభాకాంక్షలు

## పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీ

సుబేదారుపేట - నెల్లూరు

క్రిస్మసు మరియు నూతన సంవత్సరమునకుగాను మా సరికొత్త సొంపులతో కేకులు విక్రయమునకు సిద్ధముగా నున్నవి.

**మీ విలువైన అర్డర్లు ముందుగా యిచ్చి సకాలంలో పొందండి.**

**** దొరకుచోట్లు ****

నెల్లూరు : పూర్ణా జనరల్‌స్టోర్సు - సుబేదారుపేట, పూర్ణా క్యాంటిన్ - ట్రంకురోడ్డు, ఆత్మకూరు బస్‌స్టాండు, గోపీ రెస్టరెంటు - ట్రంకురోడ్డు, శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్సు - పెద్దబజారు. తిరుపతి : 14/132, టి. పి. యేరియా. కాళహస్తి : వి. యస్. శ్రీనివాసులునాయుడు. నాయుడుపేట : వెల్‌కంటీస్టాల్, గూడూరు : వాణీఫ్యాన్సీస్టోర్సు, బుచ్చిరెడ్డిపాళం : వెంకటేశ్వర ఏజన్సీ, చిట్టిగుంట : వెరైటీ కార్నర్, కావలి : లక్ష్మీ స్టోర్సు, కందుకూరు : యస్. వెంకటేశ్వర్లు, ఒంగోలు : లక్ష్మీ బిస్కట్ ఫ్యాక్టరీ.

జపనీస్ కేరమిల్సు ఈ సంవత్సరం మా ప్రత్యేకత.

# జిల్లా కరువుఖరీదు 8 కోట్లు!

## ముఖ్యమంత్రిగారి క్షామవిచారణలో తేలిన అంశాలు: వినిపించిన ఘోషలు

(మా ప్రత్యేక విలేఖరి)

నెల్లూరుజిల్లా మెట్టతాలూకాల్లో ఆవరించివున్న క్షామ పరిస్థితినిగూర్చి ముఖ్యమంత్రిగారు విచారణ చేసుకొని, మనసుకు తెప్పుకొని క్షేమంగానే పోయారు. అయితే ఆయన అటు నాయుడుపేటనుంచి యిటు కందుకూరుదాకా నేరుగా గ్రాండ్ ట్రంకురోడ్డుమీద గ్రాండ్ గా కారులో ప్రయాణం చేశారుకాబట్టి, రోడ్డు కిరువైపులా పైర్లు కొంచెం పచ్చగానే కనబడ్డాయి కాబట్టి, రోడ్డుదాటి లోపలిపల్లెలకొక్కదానికి వెళ్ళక పాపాన పోలేదుగాబట్టి- నెల్లూరుజిల్లా అంతా పచ్చగానే వుందనుకొని పోయేదానికి అవకాశం లేకపోలేదు కానీ; కందుకూరు ఆర్. డి. ఓ. బంగళాలో ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన జిల్లా శాసనసభ్యుల-అధికారుల - అనధికారుల సమావేశంలో కొంత విపులంగానే సార్థకమైన ధోరణిలో క్షామ పరిస్థితినిగూర్చి చర్చ జరిగిందికాబట్టి నెల్లూరు జిల్లా నిజస్థితిగూర్చి ముఖ్యమంత్రి మనసులో బాగా నాటుకొనేటట్లు చర్చచెప్పగలిగారనే అనిపిస్తుంది.

జి. ప. ఛైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డిగారు చెప్పనేచెప్పారు- "మీరు ప్రయాణం చేసినంతవరకు రోడ్డుకు



అ ప్రక్కా యీ ప్రక్కా పైర్లు కాస్త పచ్చగానే కనబడ్డవిగదా అని నెల్లూరు జిల్లా పరిస్థితి పరవాలేదు బాగుందని జమవేసుకో వద్దు. జిల్లాలోని 13 తాలూకాల్లో 10, 11 తాలూకాల పరిస్థితి పరమ దుర్భరంగా వుంది" అన్నారు.

ఈ విలేఖరి స్వయంగా కందుకూరు ప్రాంతానికి సంబంధించిన వొక ముఖ్య అధికారిని కలుసుకొని అడిగితే- ఆయన చెప్పిన వాక్యాలు చూడండి:- నిజంచెప్పాలంటే, కందుకూరు డివిజనులో చేరిన దర్శి- పొదిలి- కనిగిరి- కందుకూరు తాలూకాల్లోని చాలాగ్రామాలు స్వయంగా తిరిగాను. ఈ డివిజనులోని 6 లక్షల 30 వేల జనాభాలో దాదాపు 3½-4 లక్షల మంది జనం క్షామానికి గురైనారని; ఇందులో 1½ లక్షలమంది దాకా ఘోరాతిఘోరమైన క్షామపరిస్థితికి గురైనారనిచెప్పవచ్చు. ఈ డివిజనులో ఏర్పడిన క్షామ పరిస్థితి మూలంగా పంటల నష్టం గూర్చి కఠినమైన అంచనా వేయాలంటే ఎట్లలేదన్నా 3- 3½ కోట్ల రూపాయల దాకా పంటలనష్టం జరిగిపోయుంటదని చెప్పవచ్చు. ఇందులో అసత్యమైనదేమీలేదు, నమ్మండి- అన్నాడు.

నిజానికిందులో అసత్యమైన దేమీలేదు. ఆర్. డి. ఓ. గారు ప్రభుత్వానికి పంపిన రిపోర్టులోకూడా కందుకూరు డివిజను సంబంధించి దాదాపు యీవిధమైన అంచనాలు, లెక్కలే వున్నాయని తెలుస్తున్నది.

ఒక్క కందుకూరు డివిజనులోనే 3½-4 లక్షల మంది క్షామపరిస్థితికిగురై 3-3½ కోట్ల రూపాయల విలువచేసే పంటలనష్టం

—కొరవ 12 వ పేజీలో


ఎల్లప్పుడు మా నాగలి మార్కు క్రిమి సంహారక మందులువాడి మీ అమూల్యమైన పంటలను కాపాడండి.




ది ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్స్
ప్రైవేట్ లిమిటెడ్,
నెల్లూరు-2.


కావలి దృశ్యం!

# ముఖ్యమంత్రిగారిముందు జిల్లానాయకుల ఎత్తుపల్లాలు!

కావలి బంగాళాలో ముఖ్యమంత్రిగారు ప్రజల్నుండి మహజర్లు తీసుకొంటుంటే జనంతొక్కిడిగావుండింది. జిల్లాకాంగ్రెసుకు సంబంధించిన రెండు ముఠాలవారు అక్కడ చేరారు. జి. సి. కొండయ్య, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి వగైరా విప్లవవర్గీయులు ముఖ్యమంత్రిప్రక్కనే, ఆయన్ను ఆనుకొనే వున్నారు. చెంచురామానాయుడుగారు సరే ఆయనప్రక్కనే ఆసీనులయ్యారు. కొండయ్యగారు మరీ ముఖ్యమంత్రి భక్తుడుగా సన్నిహితంగా నిలబడ్డారు.

ఇకపోతే ఆనం వెంకురెడ్డి, ఆనం సంజీవరెడ్డి, అయ్యపరెడ్డి వగైరా ఆనం వర్గీయుల సమితిరాజులంతాకూడా వొకకట్టగావచ్చారు. వచ్చారన్నమాటేకాని అంతా ఎందుకో శీటాగావున్నారు. ఆనం వెంకురెడ్డిగారు ముఖ్యమంత్రికి కాస్తదూరంగా కుర్చీలో కూర్చొని దూరంనుండే చాలా సేపుముఖ్యమంత్రిని దర్శనంచేసుకున్నారు. ముఖ్యమంత్రి వారి రాకను గమనించినట్లలేదు. కడకు ఆనం సంజీవరెడ్డిగారు అయ్యపరెడ్డి వగైరా సమితిరాజుల్ని వెంటేసుకుని ముందుకు త్రోసుకొచ్చి ముఖ్యమంత్రిమెళ్ళో పూలమాలలు వేయించారు. ముఖ్యమంత్రి- వీరిమధ్య సరిగా సంభాషణే సాగినట్లులేదు. అయ్యపరెడ్డిగారు మాత్రం మరీ ముందుకుపోయి ముఖ్యమంత్రి చెవులో వొక అరనిముషంపాటు ఏదో విన్నవించుకున్నారు. అదే సందనుకొని వెంకురెడ్డిగారుకూడా ముందుకొచ్చి తన సహచరులు-(అబ్బయ్యరెడ్డి వగైరాలచేత) ముఖ్యమంత్రి మెళ్ళో పూలమాలలు వేయించారు. అంతే. వారు కావలినుండి కందుకూరుదాకా రాకుండానే నెల్లూరుకు పయనమైపోయినట్లున్నారు! ఏమిటో, ముఖ్యమంత్రిముందు ఎవరి ఎత్తు బరువులెంతో మరి!

—మా. ప్ర. వి.

# దివాలాదీసిన ప్రభుత్వం - చిల్లిగవ్వలేని జి. ప.!

## ముఖ్యమంత్రికి ఛైర్మన్ సమర్పించిన మహజర్ తెల్పుతున్న సత్యం

ఔరా! ఏమి కానికాలం వచ్చిపడిందిరా నాయనా? ఘనత వహించిన మన ప్రభుత్వం 'నిఝంగా' దివాలాతీసిందా? ప్రభుత్వఖజానా పొత్తిగా ఖాళీ అయిపోయిందా? ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలుకూడా చెల్లించలేనంతగా ఖజానా ఖాళీఅయి కూర్చున్నదా?

అవును పరిస్థితి 'నిఝంగా' అంత గడ్డుగానే వుందనిపిస్తుంది- ముఖ్యమంత్రిగారి మొన్నటి పర్యటనలో జి. ప. ఛైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి సమర్పించిన మహజర్ చూస్తే.

మహజర్లో జిల్లాపరిషత్ కు సంబంధించి ఆయన చూపిన లెక్కలుచూస్తే కడుపు తరుక్కొనిపోతుంది. ఈ పరిస్థితిమీద మీకు నమ్మకం కుదరకుండావుంటే ఆయన యిచ్చిన యీ క్రింది లెక్కలొకసారి చూచి చెప్పండి:

విద్య, వైద్యం వగైరా మామూలు పద్దులక్రిందగాకుండా మైనర్ ఇరిగేషన్, రోడ్డు, వాటర్ వర్క్సు వగైరా పద్దులక్రింద 1964-65 సంవత్సరంలో మన జి. ప. కు మొత్తం 23½ లక్ష రూపాయలు ప్రభుత్వం గ్రాంటుగా యిచ్చింది; 1964-66 లో 44½ లక్షలిచ్చింది; 66-67 లో 31 లక్షలిస్తే యీ సంవత్సరంలో ఎంత యిచ్చారు? 40 లక్షలా? కాదు; 30 లక్షలా? కాదు; 20లక్షలా? కాదు; పోనీ 10లక్షలా? కాదు; కేవలం 7 లక్షలా 40 వేలు మాత్రమే! ఈ 7 లక్షల బిల్లులోకూడా 4 లక్షలా బిల్లుల దాకా ప్రభుత్వం యింకా రిలీజ్ చేయలేదట! జిల్లా స్థాయిలో మన దివాలా తీసిన దృశ్యం యిదైతే రాష్ట్ర స్థాయిలో మనమింకా ఎంత దివాలా తీసి వున్నామోకదా!

-కొరవ 11 వ పేజీలో

### ఆనరబుల్ బెలిగ్రాం!

మన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు జిల్లాలో రేపు పర్యటనకు దిగుతారనగా యీ రోజున ఒకజిల్లా అధికారిగారి ఆఫీసులో మాట్లాడుతుండగా ఆ అధికారికి వొక బెలిగ్రాం వచ్చింది.

ఆనరబుల్ చీఫ్‌మినిస్టర్ ఈజ్ కమింగ్ టుమారో విత్ స్టాఫ్ అండ్ సో మినిస్టర్ యూ ఫాలో- అని యింకా ఏమేమోవుంది.

బెలిగ్రాంలోకూడా 'ఆనరబుల్' అనే పదంవుండాల్సిందేనా? ఇట్లా వివిధ జిల్లాకాధికారులకు బెలిగ్రామ్‌లుపోయివుంటాయి. ఈ అన్ని బెలిగ్రామ్‌లలోను ఈ 'ఆనరబుల్' అనేపదం వాడినందువల్ల ప్రభుత్వానికి అదనంగా ఎంత ఖర్చయి వుంటుందో కదా! ఇదీమన ఆనరబుల్ డెమాక్రసీమరి! నేతి బీరకాయలో నెయ్యి!

-మా. వి.

